హవ్యట

పెండ్యాల నాగాంజనేయులు

కొతారావు వూళ్ళో లేని సమయంలో అతని భార్య చక్రమ్మకు ఓ సుముహూర్తాన 'ఉష్ణం' వచ్చి కూచుంది. నూటొక్క డిగ్రీల ప్రమాణంతో. 'ఆ! సింగినాదం పోదూ' అనుకుని సుబ్బరంగా ఇంత కంది పచ్చడి, ఆవకాయ, మెంతి మజ్జిగలతో మంచి మాట చేసుకుని, పందిరి మంచాన్ని ఆక్రమించుకుని, ముసుగుదన్ని గురకబెట్టి నిద్రపోయింది.

చక్రమ్మ చేసిన ఈ చర్యకు 'ఉష్ణం' బోలెడు సంతోషంతో ఉబ్బిపోయి మరో మూడు డిగ్రీలు పెరిగి ఆవిడ శరీరా న్నాక్రమించేసుకుంది. తీరా సాయంత్రం ఆరు గంటలకు లేచి చూసుకుంటే జ్వరంతోబాటు దాని చెలికత్తెలయిన వళ్ళు నొప్పులు, తల నొప్పి, కళ్ళు మంటలు సరదాగా ముచ్చట్లాడుకుంటున్నాయి. దీంతో ఆవిడకు లేచే సత్తువ కూడా చచ్చిపోయింది. పిలిస్తే పలికే దిక్కులేదు. ఆ వీధిలో ప్రతివాళ్ళకూ చక్రమ్మంటే భయమేగాని, భక్తి మాత్రం లేదు. ప్రతివాళ్ళూ ఆమెతో ఏదో ఒక సందర్భంలో పోట్లాటకు లాగబడి దూరమైపోయిన వాళ్ళే. అందరితో బాటే పక్కింటి గంగిగోవులాటి శంఖమ్మ కూడా అయింది. ఇప్పటికైనా కాకితో కబురుచేస్తే శంఖమ్మ పరుగెత్తుకొస్తుందని తెలుసు. కాని 'అహం' అంత తొందరగా ఓ కాకిని వుపయోగించుకోడానికి ఒప్పుకోలేదు. అలాగే అవస్థ పడింది రెండోనాడు.

మూడోనాడు తెల్లారుజామువ కోడితోబాటే 'అహం' కూడా లేచి కూచుని 'ఇహ శంఖమ్మను పిలువు. లేకపోతే చచ్చిపోతావు! జాగ్రత్త' అని సణగడం మొదలు పెట్టింది.

ఈసణుగుడికి తట్టుకోలేక ఇహ తీసికెళ్ళే కాకికోసం కూడా ఎదురు చూడకుండా, లేచి గోడ ఆధారంతో వంటింటిగుమ్మందాకా తూలుతూ నడిచి వెళ్ళి పక్కింటి వెనక పాకలో కాపురముంటున్న శంఖమ్మను ఎలుగెత్తి పిల్చింది.

బోలెడంత విచారసాగరంలో మునిగిపోతున్న శంఖమ్మకి ఈ పిలుపు ఆపద్బాంధవుడిచే పంపబడ్డ నావలా తోచి వెంటనే ఆ నావమీదెక్కి చక్రమ్మ దరికి చేరింది రెప్పపాటు

కాలంలో : పరిస్థితి తెలుసుకుంది. పరిచర్య ప్రారంభించింది.

రకరకాల కషాయాలు, కాఫీలు, సోడాలు, పట్లు, రొట్టెలు మొదలైన దినుసులు ప్రయోగించి చక్రమ్మ నాక్రమించుకున్న ఆ యొక్క జ్వర పిశాచిని మరో రెండ్రోజుల్లో 'హూష్ మహంకాళీ' అని ఎగర గొట్టేసి, మూడోనాడు స్వహస్తాలతో తయారు చేసిన చింతపండు చారుతో ఓ మెతుకు (పట్టెడు) కొరికిం చేసింది.

ఆనాడే కాంతారావు వూరి నుంచి తిరిగొచ్చేశాడు. భార్యకు జ్వరం తగిలిందని విని ఏడ్వబోయి, తగ్గిపోయింది గదా అని జ్ఞాపక మొచ్చి సంతోష పడిపోయాడు.

మళ్ళీ ఇంతకాలానికి చక్రమ్మకు శంఖమ్మమీద ప్రేమ, అభిమానం, జాలి వగైరా దుర్గుణాలు పుట్టి, పెరిగి, వృద్ధిలో కొచ్చి, కాంతారావుమీద దాడి మొదలెట్టాయి.

ఏమనీ ?

'శంఖమ్మ భర్త పుల్లయ్య పాపం సరైన వుద్యోగంలేక వూహూ ఇదై పోతున్నాడు. కాబట్టి వెంటనే మీరు పూనుకుని అతని కేదైనా మంచి ఉద్యోగం ఇప్పించకపోతే వీల్లేదూ అవ(టా' అని.

ఇది ద్వితీయదాడి అని తెలిసి కూడా 'అదేం మాయరోగం నీకు?' అని యెదురు ప్రశ్న వెయ్యలేదు కాంతారావు. అతడు పూర్తిగా భార్యాదాసు. ఆమె 'కూర్చోండి' అంటే గోడకుర్చీ కూచుంటాడు. 'నుం(డి' అంటే బెంచీ ఎక్కి నుంచు(ంటా)డు హైస్కూలు విద్యార్థిలా. సూక్ష్మంగా చెప్పాలీ అంటే అతడు భార్య ఆదే లేక ఆడించే ప్రతి ఆటలోనూ ఓ పావు లాటివాడు. ఆ ఆటలో జయాపజయాలు మొట్టమొదటపొందేదిఅతడే! ఆమె ఏం చెప్పినా 'ఎందుకు? ఏమిటి? అనే కుంటి ప్రశ్నలు వెయ్యడు. లక్షణంగా శక్తికొద్దీ ప్రయత్నిస్తాడు. ఆ పని సాధిస్తే భార్య సాధించదు. లేదా వ్యవహారం తలకిందులవుతుంది. ఇంతకీ ఏమిటంటే భార్య తెచ్చిన వత్తిడికి 'ఓయస్సు' అన్నాడు తెలుగులో. అనడమేమిటి? ప్రారంభించాడు కూడా.

★ ★ ★

షుమారు రెండేళ్ళక్రితం - అంటే శంఖమ్మ భర్త పుల్లయ్య ఓ బట్టల కొట్లో పద్దులురాసి దెబ్బయి రూపాయలు తెచ్చుకుంటూ ఇదే పాకలో భార్యతో గుట్టుగా కాపురం చేస్తున్న రోజుల్లో చక్రమ్మ దంపతులు ఆ పక్క అరవై రూపాయల అద్దె డాబాలోకి కొత్తగా ప్రవేశించారు.

కాంతారావు ఓ ఇంజనీరింగ్ ఫరంలో హెడ్ క్లర్కు. ఆ ఫరం ప్రొప్రయిటరు కుడి భుజం ఓటిది కావడం మూలాన ఇతడే దాని స్థానంలో ఉంటున్నాడు. కాబట్టి అతని జీతం రెండువందల యాభై రూపాయలు. పోతే—ఆ ప్రొప్రయిటరు తలంతా తడిమి చూసుకున్నా నాలుక కన బళ్ళేదు. అందువల్ల కాంతారావుని

పిల్చి, తన తలంతా ప్రదర్శించి, చప్పరించి, కనుబొమ్మ లెగరేసి 'మరేమంటావ్?' అనడిగితే 'అలాగేనండి' అని తక్షణం ఒప్పేసుకుని అప్పట్నుంచీ అతడికి తల్లో నాలుకగా కూడా వుంటున్నాడు. అందు నిమిత్తం అతడే స్వయంగా యీ అరవై రూపాయల డాబా యింటినీ ఇతనికోసం

ఏర్పాటు చేశాడు — అద్దె తన నెత్తి నేసుకుని.

అసలు శంఖమ్మ, చక్రమ్మల తొలి పరిచయం ఎక్కడయిందీ అంటే 'ఎంగిలి విస్తళ్ళ దగ్గర' అని చెప్పాలి! చక్రమ్మ అద్దెకు దిగిన నాల్గోనాడు జరిగిన సంఘటన ఇది:

ఉదయ భోజనాంతరం చక్రమ్మ భర్త నాఫీసుకు పంపిస్తూ వీధి గేటు దాకా వచ్చి నిలబడింది భర్త వెళ్ళే దిక్కు చూస్తూ:

ఇంతలో శంఖమ్మ ఎంగిలి విస్తళ్లు పారేయడానికి వీధిలోకి వచ్చింది.

చక్రమ్మ ఊరోక్కలేక 'భోజనాలయ్యాయా వదినగారూ' అంటూ పలుకరించింది చిందులాడే చిరునవ్వుతో.

'ఆఁ! అయ్యాయండీ' అంటూ విస్తళ్ళు గిరవాటేసింది శంఖమ్మ. వాటిలోనుంచి బయటపడ్డ ఓ ఆవకాయ ముక్క చక్రమ్మ కళ్ళనాకర్షించి, ఆమెకు మరికాస్త మాట్లాడే అవకాశం కల్పించింది. వెంటనే 'మీ ఇంట్లో ఆవకాయకూడా ఉన్నట్టుందే వదినగారూ?' అంటూ మరో ప్రశ్న వేసింది.

'అదీ లేకపోతే చచ్చిపోమండీ!' అంటూ వెనక్కి తిరిగింది శంఖమ్మ. చక్రమ్మ గబగబా మరో అడుగు ముందుకు వేసి 'నాకు చాలా ఇష్టమండీ' అంటూ తన జిహ్వా చాపల్యాన్ని వెళ్ళబెట్టింది నిర్మొహమాటంగా.

'ఎప్పుడన్నా కొంచెం పెడ్తాలెండి' అంటూ వెళ్ళిపోయింది శంఖమ్మ.

చక్రమ్మ లొట్టలు వేసుకొంటూ గృహప్రవేశం చేసింది. ఆ రోజునుంచీ మరో రెండ్రోజులు ఎదురుచూసినా ఆమెకు ఆవకాయ ముట్టనేలేదు. ఆశ మాత్రం మొట్టుతూనే వుంది.

ఆ మూడోనాడు శంఖమ్మ ఇంటి వీధి గేటుముందు దింపబడిన కూరగాయల తట్ట దగ్గరకు ఇద్దరూ ఒక్కసారే పరుగెత్తి కెళ్ళారు. చక్రమ్మ గోంగూర కట్ట తీసుకుంది. శంఖమ్మ బచ్చలి కూర, చింతకాయలు, కొనుక్కుని వెనక్కి తిరిగింది.

తనను పలకరిస్తుందేమోనని ఎదురు చూచిన చక్రమ్మకు నిరాశే కలిగింది. అయినా తట్టుకుని శంఖమ్మకు అడ్డంపడి, నిలేసి 'బచ్చలికూర పప్పు, చింతకాయ పచ్చడీ చేస్తారా వదినగారూ?' అనడిగేసింది తెగేసి.

'కాదండీ! రెండూ కలేసి వండుతాను అవబెట్టి' అంది శంఖమ్మ.

చక్రమ్మ కదేదో విచిత్రమైన వంటగా తోచింది. ముఖం చిట్లించి 'అదెలాగండీ!' అంటూ ఎదురు ప్రశ్న వేసింది.

శంఖమ్మ ఆ పదార్థపు పాక విధానాన్ని చక్కగా బోధించింది. చక్రమ్మకు సరిగ్గా బోధపడలేదు. అయినా తను కూడా బచ్చలి కూర, చింతకాయలు కొనుక్కుంది వెంటనే!

వంటచేసే వేళకు శంఖమ్మను పిల్చి మర్యాదజేసి, మంచినీళ్ళిచ్చి ఆమె దర్శకత్వంలో ఆ విచిత్ర పదార్థాన్ని నిర్మించింది. తర్వాత

ఆమెకు పీడోక్కిలిచ్చి, సుష్టుగాభుజించి, త్రేన్చి, తాంబూలించి, పండి, దొర్లి, 'ఎలాగయినా యీ శంఖమ్మ మంచి పాకశాస్త్ర ప్రవీణురాల్లాగా వుందిస్మీ' అని ఆశ్చర్యపోతూ అదే దోవన నిద్ర కూడా పోయింది. ఆ సాయంత్రమే మళ్ళీ చక్రమ్మ శంఖమ్మకోసం గేటు దగ్గర కాపేసి ఓ గంట తర్వాత వీధిలో కొచ్చిన శంఖమ్మను బొడ్లో చెయ్యేసి నిలబెట్టి అవిణ్ణీ ఆ విచిత్ర పదార్థాన్నీ సిగ్గూ శరం లేకుండా తెగ పొగిడే సరికి శంఖమ్మ చచ్చేసిగ్గుపడిపోయి ఓపౌను జాడీ నిండా ఆవకాయ దట్టించి చక్రమ్మ చేతిలో పెట్టి మాట దక్కించుకుంది. ఇహ అక్కణించీ ముఖాలు గేటుదగర మానేసి గోడమీదుగా మాట్లాడుకోడం సాగించాయి. పాకలో తయారైన పదార్థాలు రెక్కలుకట్టుకుని డాబాలోకి ఎగిరి పోవడం మొదలెట్టాయి, ఎప్పుడన్నా డాబాలో తయారైనవి పాకలోకి దిగజారిపోవడమూ జరిగిపోతూ వుండేది. ఇలా వుపకారం పొందుతున్న చక్రమ్మకు ఓనాడు శంఖమ్మమీద, ఆమెభర్త పుల్లయ్య ఉద్యోగంమీద దయగలిగి వెంటనే కాంతారావుతో చెప్పేసింది 'పుల్లయ్యకో మంచి ఉద్యోగం చూడండి' అని. 'ఆల్‌రైటూ' అన్నాడు కాంతారావు.

తత్ఫలితంగా వారం తిరక్కుండానే పుల్లయ్య తన పాత డెబ్బయి రూపాయల ఉద్యోగాన్ని తన్ని తరిమేసి, 'సుబ్బరాజు' అనే ఓ రేడియో లమ్మి జీవించే వ్యాపారివద్ద నూట ఇరవై రూపాయల ఉద్యోగానికి కుదిరాడు.

శంఖమ్మ, పుల్లయ్యలు ప్రయివేటుగానూ పబ్లిగ్గానూ కూడా చక్రమ్మ దంపతులకు కృతజ్ఞత వెళ్ళబోసుకున్నారు.

ఈ కాస్తపనీ జరిగాక చక్రమ్మ శంఖమ్మను కేవలం తనింట్లో కట్టేసుకోవడం మొదలెట్టింది_ ఒక్క రాత్రి పూటతప్ప.

'స్నేహం' అనే పేరుతో తన ఇంటి పనులన్నీ శంఖమ్మచేతే చేయించుకునేది. వీళ్ళింత 'స్నేహం' గా ఉండడం గమనించి యీ స్నేహం ఇలాగే పైకి వెళ్తుందో లేక అలాగే దిగజారిపోతుందో అని పరీక్షించడానికి గావల్ను వాళ్ళిద్దరిమధ్యా కొన్ని నిచ్చెనలూ, కొన్నిపాములూ వెలిశాయి 'వైకుంఠపాళి' రూపంలో!

పనిలేకపోతే వాళ్ళిద్దరికీ ఇదేపని - ఇదేలోకం ఇదేస్వర్గం. సాధారణంగా శంఖమ్మే ఓడిపోయేది - చక్రమ్మంటే వుండే భక్తివల్ల. చక్రమ్మ మాత్రం విజయగర్వంతో విరగబడి నవ్వుతూ అప్పడాలకర్ర దొర్లినట్లు దొర్లేది నేలమీద.

కానీ___

ఓనాడు శంఖమ్మ పొద్దున్నే లేస్తూనే పిల్లిని చూసింది. అందుకేగావల్ను ఆ రోజామె ఖర్మకాలి వెయ్యకూడదనుకున్న పందేలు కూడా పడి, క్రమంగా పైకిపోయి పెద్దపామును తప్పించుకుంది.

గవ్వలన్నీ చక్కగా పేర్చి నేర్పుగా పందేలు వెయ్యడం నేర్చుకున్న చక్రమ్మ మాత్రం అర్జెంటుగా నిచ్చెన



మడమ
పగుళ్ళు?

లిచెన్‌సా

వాడండి

DZ-1613 B TG

లెక్కేసి పైకివెళ్ళి, ఎమర్జెంటుగా పెద్ద పాము నోట్లో ముమ్మాటు పడి మొదటి గడికి చేరుకుంది.

ఇదిగో ఇక్కడే శంఖమ్మ ఖర్మ దోరగా కాలి, నవ్వకుండా వుండలేక పోయింది.

చక్రమ్మ గుడ్లు ఎర్రబడ్డాయి.
శంఖమ్మ నవ్వు మింగేసింది.

చక్రమ్మ కోపానికి ఆనకట్ట కట్టింది.

శంఖమ్మ తన పావును పండించడానికి తంటాలు పడుకోంది.

నాల్గోసారి చక్రమ్మ పావును పెద్ద పాము మింగేసింది.

మింగేసిన నవ్వును ఒక్కసారి కక్కేసింది శంఖమ్మ.

ఆరిపోతున్న కడుపుమంట ఒక్కసారి భగ్గుమంది చక్రమ్మకు.

ఆ మంటలో శంఖమ్మ ఖర్మ కాలి బూడిదై పోయింది

క్షమాపణలూ, కన్నీళ్ళూ పరిస్థితిని సరిజెయ్యలేక పోయాయి.

అంతే! మిత్రులు శత్రువులయ్యారు. ఎవరింట్లో వాళ్ళుండడం మొదలెట్టారు.

ఆ ప్రాంతాల్లో కాకులు ఆ రెండిళ్ళనీ పంచేసుకున్నాయి.

ఆ రాత్రి పడగ్గదిలో దీపం కొండెక్కించబోతున్న కాంతారావును 'పుల్లయ్య ఉద్యోగం వెంటనే తీసేయిస్తానని మాట ఇస్తేగాని దీపం తగ్గించడానికి వీల్లేదు' అని శాసించింది.

కాంతారావు మామూలే! 'ఎందుకు? ఏమిటి?' అని వెంటనే అడగలేదు.

'అలాగే తీసేయిద్దాం' అంటూ మాట ఇచ్చి దీప సంహారం చేసేశాడు.

అయితే భార్య శాసనాన్ని అమలు జరపడం ఎలాగా అని తెల్లార్లూ ఆలోచించీ ఎలాగో తెలీక తెల్లారుఝామున చక్రమ్మను లేవగొట్టి 'నాకేం తోచడం లేదే!' అన్నాడు భయంభయంగా.

'పూటకో అద్దాకు విస్తరి లేవదీయడం తెలుసుగా? ఇలాటివెలా తెలుస్తాయి?' అంటూ బుగ్గపోట్లు పొడిచి తనే ఓ గొప్ప ఆలోచన చెప్పేసింది శంఖమ్మ.

'హోర్నీ! అంటూ ఆశ్చర్యపడిపోయాడు కాంతారావు.

పాపం! పుల్లయ్యకీ విషయం తెలియదు. మామూలుగా షాపుకు పోయి వస్తూనే వున్నాడు.

తనకూ చక్రమ్మకూ చెడిందని శంఖమ్మ ఏనాడూ పుల్లయ్యకు చెప్పలేదు. ఓనాటి ఉదయం సుబ్బరాజు (పుల్లయ్య షాపుయజమాని)ఇంటికివెళ్ళి ఆమాటా ఈమాటా మాట్లాడాక 'పుల్లయ్య ఎలా పని చేస్తున్నాడండీ? నమ్మకస్థుడేనా!' అనడిగాడు కాంతారావు.

'అతని కేమండీ? బంగారంలాటి మనిషి. ఏం అలా అడిగారు?" అన్నాడు సుబ్బరాజు.

'ఏమిటోలెండి! మొదట బంగారంలా మెరిసి తర్వాత ఇత్తడిలా కిలుంపట్టి పోవచ్చు. ఎందుకైనా మంచిది. ఓ కంట కనిపెట్టి చూస్తూండండి. వస్తా! అర్జెంటు పనుంది' అంటూ లేచ్చక్కా పోయాడు కాంతారావు. సుబ్బరాజు ఆలోచనలో పడ్డాడు. ఆ రోజునుంచీ పుల్లయ్యను ఓ కంటితో కనిపెట్టసాగాడు.

మరో నాలుగు రోజులు గడిచాక కాంతారావు మళ్ళీ వెళ్ళాడు. 'మీ కొట్లో సామాన్లూ, డబ్బూ జాగ్రత్త సుమండీ! పుల్లయ్య నమ్మదగిన వ్యక్తిగా కన్పించడంలేదు' అంటూ చెవిలో వూది పారిపోబోయాడు.

సుబ్బరాజతని జబ్బ పడేసి పట్టుకుని 'అదేమిటో చెప్పి మరీ పారిపొండి' అన్నాడు.

'ఏం చెప్పమంటార్లెండి! మా ఇంటికతడు అస్తమానం వస్తూంటాడు. నిన్నరాత్రి అతన్ని గదిలో కూర్చోబెట్టి కాళ్ళు కడుక్కొద్దామని పెరట్లో

కెళ్ళానండి. తిరిగొచ్చేసరికి అతనూ లేడు. నా డ్రాయరు సొరుగులో పెట్టిన పాతిక రూపాయలూ లేవు' అన్నాడు రావు.

తేలు కుట్టినట్లు ఎగిరి పడ్డాడు సుబ్బరాజు.

'వస్తానండీ మరి' అంటూ పరుగెత్తాడు రావు.

సుబ్బరాజు మెదళ్లో విష బీజం గట్టిగానే పడింది.

కాంతారావు మళ్ళీ కనబళ్ళేదు. ఆఫీసు పన్లుండడంవల్ల గావల్ను!

మరో రెండు రోజులు గడిచాక చక్రమ్మ పెట్టిన లంచం భుజించిన ఆ షాపులో కుర్రాడు రెండు రేడియో వాల్వులు, బల్బులు, హోల్డర్లు వగైరా సామాన్లు తన ఇంటికి జేరేసుకున్నాడు దొంగతనంగా. పైగా యజమానితో చెప్పాడు అవి కనబడ్డం లేదని.

సుబ్బరాజు మెదళ్ళోపడ్డ విషబీజం తక్షణం పెద్ద వృక్షమై పోయింది. పుల్లయ్యమీద ఖాయంగా అనుమాన పడ్డాడు. అయినా పుల్లయ్యను ఆ విషయం నిగ్గదీసి అడగలేదు. అతనికి రావలసిన జీతం ముట్టజెప్పి 'ఇహ ఈ పురుష లక్షణం (ఉద్యోగం పురుష ...) ... ఇంటికి

సుబ్బరాజు అసలు విషయం బయట పెట్టాడు గుంభనగా_ 'చేను క్షేమంకోరి కంచె వేయిస్తే కంచే చేను తినడం మొదలెట్టింది. అలాటి కంచె నాకెందుకు? అందుకే కొట్టేశాను' అంటూ. ఏదో కొంత అర్థమయినా అసలు విషయం తెలియక బిక్కమొహం పెట్టాడు పుల్లయ్య.

షాపుకుర్రాడు, పోయిన సామాన్లని గురించినిగ్గదీశాడు ధైర్యంగా. పుల్లయ్య వెంటనే షాపంతా గాలించాడు. నిజమే! ఆ వస్తువులు లేవు. వణికిపోవడం మొదలెట్టాడు.

'నేను తీయలేదమ్మొర్రో' అన్నాడు. 'మీరు నన్నపార్థం చేసుకున్నారు బాబోయ్' అని ఏడ్చాడు. మొత్తుకున్నాడు. పిల్లలు లేకపోయినా మాట వరసకి 'బిడ్డాపాపా కలవాణ్ణి; కనికరించండి' అని వేడుకున్నాడు. 'మీ కంత అనుమానంగా వుంటే పోయిన సామాన్ల ఖరీదు కట్టుకోడం ధర్మం కాని, నన్ను మొదలంటా పీకేయడం ధర్మమా?' అనడిగాడు.

ఇంకా చాలా విధాలుగా సుబ్బరాజు మనసు కరిగించాలని చూశాడుగాని అది గంధర్వగానం కాక పోవడంవల్ల గావల్ను - సుబ్బరాజు మనసు కఠిన ...నే వుండిపోయింది

ఇంటికొచ్చి పెళ్ళాంముందు బ్యా ర్ మన్నాడు తమ దురదృష్టాన్ని నిందించు కుంటూ. శంఖమ్మకూ చక్రమ్మమీద ఏ అనుమానమూ రాలేదు. భర్తతోబాటు తనూ కాసేపు ఏడ్చి అతణ్ణి సముదాయించింది.

మర్నాడు పొద్దున్నే పుల్లయ్య కాంతారావింటికి వెళ్ళి తన గోడంతా వెళ్ళబోసుకుని 'మీరిప్పించిన ఉద్యోగం నిలుపుకోలేకపోయాను. దరిద్రుణ్ణి' అంటూ బాధ పడ్డాడు.

సమయానికి చక్రమ్మందుకుని 'అంతేలెండి! శునకాన్ని కనకపు సింహాసనం మీద కూర్చోబెట్టినట్టయింది మాపని. ఇంతకూ మాకు మాట దక్కలేదు. మాకీ శాస్తి కావాల్సిందే కావాలనినెత్తినేసుకున్నందుకు' అంటూ ఎత్తిపొడుపులు సాగించింది.

ఆపాటే పాడాడు మగ కాంతారావు.

పుల్లయ్య మళ్ళీ తన మొదటి బట్టల కొట్టు యజమాని దగ్గర కెళ్ళాడు—ఉద్యోగ-భిక్షకోసం.

అతడు ఎడాపెడా ఝాడించి 'రేపురా! మాపురా!' అంటూ తన చుట్టూ నాలురోజులు తిప్పుకుని, చివరికి 'అరవై రూపాయలే ఇస్తాను. ఇష్టమైతే పన్జెయ్యి! లేకపోతే ఓ సలాం కొట్టి ఉడాయించు' అన్నాడు.

పుల్లయ్య ఓ సలాంకొట్టి పోలేదు. మళ్ళీ గానుగెద్దు జీవితం ప్రారంభించాడు.

ఇన్నాళ్ళకు జ్వరం ధర్మమా అని శంఖమ్మ చక్రమ్మలు సుఖీ కనిపాతు. మళ్ళీ పదార్థాలు ఇక్కడ వక్కడకు, అక్కడి విక్కడకు ఎగిరిపోవడం, దిగజారిపోవడం మొదలెట్టాయి.

చక్రమ్మ చేసిన ద్వితీయ దాడివల్ల కాంతారావు మళ్ళీ పుల్లయ్యకోసం ఉద్యోగాన్వేషణ చేశాడుగాని ఎక్కడా ఫలించలేదు. ఇంటికొచ్చి చక్రమ్మ దగ్గర తన చేతకాని తనాన్ని బయట పెట్టాడు.

చక్రమ్మ విరగబడి నవ్వి 'హేం మగాళ్ళండీ! తెలివి తేటలు శూన్యం. మీకు తెలీకపోతే నే జెప్తా పట్టండి' అంటూ ఓ బ్రహ్మాండమైన ఆలోచన చెప్పేసింది.

కాంతారావు కొయ్యబారిపోయి, కాసేపటికి తేరుకుని, నేలమీద కూలబడి 'ఓసి నీ దుంపతెగ! నా ఉద్యోగం నువ్వే చెయ్యవే! నేను హాయిగా ఇంట్లో వంటచేసి కూచుంటాను' అన్నాడు తన భార్య తెలివి తేటల కుబ్బిపోతూ.

'ఆ! మిమ్మల్ని వంటలో పెట్టినా కుమ్మా దుమ్మే' అంటూ హేళన చేసింది చక్రమ్మ.

హెడ్ క్లర్కు కాంతారావు ప్రొప్రయిటరు పరంధామయ్య గదిలోకి వెళ్ళాడు మర్నాడుదయం పదకొండు గంటలవేళ.

"ఏవిఁటి, కాంతారావుగారూ!" అన్నాడు పరంధామయ్య.

"మీరు మరోలా భావించకుండా వుంటే మీకో విషయం చెప్పుకుందా

ఒత్తుగా మెత్తగా నిగనిగలాడే
సుదీర్ఘ కేశసంపదకు

కేశవర్ధిని

పెట్టింది పేరు
కొబ్బరినూనెతో తిరిగి కలప
నవసరంలేకుండా వాడడానికి

కేశవర్ధిని

రెడీమిక్స్‌డ్ హేరాయిల్

మీ శిరోజాలను పరిమళ
భరితంగా శుభ్రంగా ఉంచడానికి

కేశవర్ధిని షాంపూ

కేశవర్ధిని ప్రాడక్ట్సు

27 మాసిలామణి
మొదలియార్ రోడ్,
మద్రాసు—14.

మని...." చిరునవ్వుతూ సాగదీశాడు రావు.

"భావించను. చెప్పు కోండి" అన్నాడు పరంధామయ్య.

ఆఫీసులో పని పెరిగి పోయిందని, ఉన్న గుమాస్తాల కది తట్టుకోడం కష్టంగా వుందనీ, పేపర్లు చాలా బకాయీలు పడిపోతున్నాయనీ వినయ విధేయతలతో చేతులు నలుపుకుంటూ మనవి చేసి 'మరో గుమాస్తాను వేసుకోడం లాభదాయకం' అని సూచించాడు.

పరంధామయ్య ఓ నిముషం ఆలోచించి 'అలాగే లెండి! పేపర్లో ప్రకటిద్దాం వచ్చేవారం' అంటూ ధైర్యం చెప్పి సముదాయించి పంపేశాడు.

తన భార్య చాలా కరెక్టయిన ప్లాను చెప్పినందుకు బహుమురిసిపోయాడు రావు. ఆ సాయంత్రమే ఓ రిక్షాలో ఇంటికెళ్ళి భార్య కీశుభవార్త చెప్పి తల కడిగేసుకున్నాడు కుంకుడుకాయలతో.

వెంటనే చక్రమ్మ పెరట్లోకి పరుగెత్తి గోడమీదుగా శంఖమ్మను కేకేసి పుల్లయ్యను వెంటనే దరఖాస్తు పెట్టమని సణగవలసిందిగా పోరేసింది. శంఖమ్మ సణిగింది.

పుల్లయ్య దరఖాస్తు వెళ్ళింది మర్నాడు టపాలోనే!

నాల్గోనాడు ఇంటర్వ్యూ వచ్చింది పుల్లయ్యకు.

పుల్లయ్య నున్నగా క్షౌరం చేయించుకుని, యిస్త్రీబట్టలు కట్టుకుని వెళ్ళాడు. అడిగిన ప్రశ్నలకు తక్కువైన జవాబులు

చెప్పాడు, 'వెరిగుడ్' అనిపించుకుని షేక్‌హాండు కూడా పుచ్చుకున్నాడు పరంధామయ్య వద్దనుంచి.

'మీరింతకీ కాంతారావుగారి కాండిడేట్ అనుకుంటా' అన్నాడు పరంధామయ్య వాలుచూపులుచూస్తూ.

'మరేనండీ ! మీకుచెప్పారావారు?' అన్నాడు పాపం పిచ్చిపుల్లయ్య సంతోషంగా.

'ఈ భాగ్యానికి చెప్పాలిటండీ ? వారికి పరోపకార బుద్ధి ఎక్కువని తెలుస్తూనే వుందిగా' అన్నాడు పరందామయ్య.

'నిజం చెప్పాలంటే ఈ ఉపకారం వారి భార్య చక్రమ్మగారిదండీ ! ...

'ఆఁ !' అదిరిపడ్డాడు పరంధామయ్య.

'ఔనండీ ! చాలా మంచివారు. ఇదివరకోసారి కూడా ఇలాగే ఉపకారం చేశారు. నా దురదృష్టంవల్ల నిలుపుకోలేకపోయానా ఉద్యోగం' అన్నాడు పుల్లయ్య ఎంతో నొచ్చుకుంటూ

'అరెరే ! అదేమిటండీ ! అసలు కధేమిటి ? ఇలా కూర్చుని చెప్పండి' అంటూ పుల్లయ్యను కుర్చీలోకూర్చుండబెట్టాడు పరంధామయ్య. తనకు తెలిసిన కధంతా చెప్పుకొచ్చాడు పుల్లయ్య.

ఇంతలో ఆఫీసుబోయ్ ఓ చీటీ తెచ్చాడు పరంధామయ్య వద్దకు.

అదిచూసి, పుల్లయ్యతో 'ఇహమీరు వెళ్ళండి. రేపొచ్చి జాయిన్ అవండి' అంటూ సెలవిచ్చాడు. పుల్లయ్య లేచాడు

చీటీతెచ్చిన కుర్రాడితో 'రమ్మను' అన్నాడు.

కుర్రాడు వెళ్ళిపోయాడు.

బయటకు పోతున్న పుల్లయ్యకు సుబ్బరాజు తటస్థపడ్డాడు గుమ్మంలోనే. పుల్లయ్యకు ముచ్చెమటలు పోశాయి. బిక్కు-బిక్కుమనే చూపులతో వణికే చేతులతో ఓ నమస్కారం పారేసి తలొంచుకు పారిపోయాడు. సుబ్బరాజు అతణ్ణే చూస్తూ వుండిపోయాడు.

ఇదంతా గమనించిన పరంధామయ్య సుబ్బరాజును సంభోధిస్తూ 'మీదగ్గర ఇదివరకు యితడు పనిచేశాడటగా ?' అనడిగాడు.

'అవునండీ ! పాపం.... మీ హెడ్ క్లర్కు కాంతారావు ఆడిన నాటకంవల్ల నిజంతెలియక అతడినోట నేనే మట్టిగొట్టాను. నిజమేమిటో ఈవాళే తెలిసింది. ఆ నాటకం విషయం మీతో మనవి చెయ్యాలనే ఇప్పుడిక్కడికొచ్చాను' అన్నాడు సుబ్బరాజు సీరియస్‌గా.

పరంధామయ్య ఆ నాటకమేమిటో విన్నాడు. కాంతారావు, అతనిభార్య చక్రమ్మ పుల్లయ్య కడుపుమీద ఎలా కొట్టిందీ తెలుసుకున్నాడు.

పుల్లయ్య యెడ జాలి, కాంతారావు యెడ ద్వేషమూ కలిగాయి. తల పంకించి, ఒక్క నిట్టూర్పు విడచి 'వాడి రోగం నేను కుదురుస్తానెండి' అంటూ సుబ్బరాజుకు అభయహస్తమిచ్చి పంపేశాడు.

పరంధామయ్య ఆలోచనలో పడ్డాడు.

ఆ మర్నాడు పుల్లయ్య ఆఫీసుకు వచ్చి జాయినింగ్ రిపోర్టిచ్చాడు పరంధామయ్య చేతికి.

పరంధామయ్య అతనితో 20 ఏళ్ళ పాటు పని చెయ్యడానికి ఎగ్రిమెంటు రాయించుకున్నాడు.

ఇంతలో కాంతారావు వచ్చాడక్కడకు.

'రావుగారూ! మన పుల్లయ్యగార్కి ఉద్యోగం ఏర్పాటు చేశాను మనాఫీసులో' అన్నాడు పరంధామయ్య నవ్వుతూ.



ఏజంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)

'అయ్! చిత్తం' అన్నాడు రావు చేతులు కట్టుకుని.

'మళ్ళీ మీ ఆవిడ చెప్పిన మాటలు విని యితని ఉద్యోగం ఊడదీయించరు గదా?' చాలా తాపీగా అడిగాడు పరంధామయ్య.

కాంతారావు ముఖం వెలవెలబోయింది. నోట మాట పెగల్లేదు. నిలువుగుడ్లు పడిపోయాయి.

పుల్లయ్య కిదేమిటో అర్థం కానే లేదు. అతడూ కొయ్యబారిపోయాడు.

ఇద్దరి ముఖాల్లోని భావాలు ఒక్కసారి పరీక్షించి "సరే పుల్లయ్యగారూ! ఈ రోజునుంచీ మీరు యీ ఆఫీసులో హెడ్ క్లర్క్‌గా వ్యవహరించ బోతున్నారు. ఈ శుభ సమయాన్ని పురస్కరించుకుని శ్రీ శ్రీ శ్రీ కాంతారావుగారు మీకు ఛార్జి వప్పజెప్తారు. వెంటనే తీసుకోండి!" అంటూ పరంధామయ్య కాంతారావువైపు తిరిగి "పుల్లయ్యగారి ఉద్యోగపు ఏర్పాటు తమకు సంతృప్తి కలిగించాలనే మా కాంక్ష. మీకు ఆనందంగా వుందా?" అన్నాడు చిరునవ్వుతో. ఈ వార్త తన పాలిట అమృతమో, గరళమో తేల్చుకోలేక— మింగనూలేక, కక్కనూలేక, చాకలెట్లకోసం ఆముదం పుచ్చుకున్న చిన్న పిల్లడిలా మొహం పెట్టి "ఔనండీ! మరేనండి! నాకు ఎంతో చాలా గొప్ప ఆనందంగా ఉందండి" అన్నాడు కాంతారావు బలవంతంగా.

"ఈ ఏర్పాటు మీ ఇద్దరికీ ఆనందం

కల్గించింది కాబట్టి నా ఆనందంకోసం యీ అత్యవసర పరిస్థితిలో శ్రీ కాంతా రావుగారిని మామూలు నూరు రూపా యల గుమాస్తాగా రివర్టు చేస్తున్నాను" అంటూ ప్రకటించాడు పరంధామయ్య ముందున్న కాగితాలు తిరగేస్తూ.

కాంతారావు కుప్పలా కులిపోయాడు నెత్తిన పిడుగుపడ్డ వాడిలా. పుల్ల య్యకు మతిభ్రమణం కలిగినట్లయింది.

పరంధామయ్య ఇవేమీ పట్టించు కోకుండా కాగితాలు తిరగేస్తున్నాడు.

మరో నిముషంలో "నాన్సెన్స్ ! నాకీ ముష్టి ఉద్యోగం అక్కర్లేదు !నేను రిజైను చేస్తాను" అంటూతారాజువ్వలా లేచాడు కాంతారావు. తడి ఆరిపోయి వణుకుతున్న గొంతుకతో.

"కాని మీరు నా ఫరంలో ఇరవై యేళ్ళపాటు ఉద్యోగం చేస్తానని ఎగ్రి మెంటు రాసిచ్చారుగా ! అందువల్ల మీరింకా పుష్కరంపాటు నాదగ్గరే శ్రమించాలి, తప్పదు. దయచేసి నా ఆనందానికి భంగం కల్గించడానికి మాత్రం ప్రయత్నించకండి. ప్రయోజన ముండదు అన్నాడు పరంధామయ్య తాపీగా.

బందీయైన దాసునోరు మూతబడి పోయింది.

పరిస్థితి విషమించి పోయిందని తెలుసుకున్న పుల్లయ్య వెంటనే పరం ధామయ్య కాళ్ళమీద బడ్డాడు. "అయ్యా ! రావుగారికి నా మూలంగా అన్యాయం చేయకండి." అన్నాడు. "ఏమీ తెలియనివాణ్ణి ! నా మొహం నేను హెడ్క్లర్కునేమిటి?" అన్నాడు. "నాకు మామూలు ఉద్యోగం చాలు" అన్నాడు. "దయదల్చండి" అని వేడు కున్నాడు, ఇంకా చాలా విధాలుగా చాలా చాలా దయగల్గించే మాటలు వాడాడు. ఏవీ పన్జెయ్యలేదు.

చివరకు విసిగెత్తి కాంతారావు మీది కృతజ్ఞతకొద్దీ "నాకీ ఉద్యోగ మక్కర్లేదు" అన్నాడు పుల్లయ్య బలంగా బల్లగుద్ది.

పరంధామయ్య దీనికేమీ చెదర కుండానే "మరి మీరూ ఎగ్రిమెంటు రాసిచ్చారుగా ఇరవై ఏళ్ళకి" అన్నాడు సంతోషంతో ఎగిరిపోతూ.

పుల్లయ్య మళ్ళీ బల్లమీద గుద్దే ప్రయత్నం చేయలేదు.

"మా పక్కింట్లో వుంటున్న భార్యాభర్తలది చాలా అనుకూల దాంపత్య మని చెబుతారు."

"ఎందుచేతో ?"

"అతగాడు ఘోరంగా గుర్రుపెడతాట్ట. ఆమెగారికి బ్రహ్మచెముడట?"

"మరైతే వెళ్ళి మీ ఇద్దరూ మీ మీ పనుల్లో ప్రవేశించండి. వెళ్ళండి." ఆజ్ఞాపించాడు పరంధామయ్య.

ఇద్దరూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకుని బరువుగా అడుగు లేసుకుంటూ గది గుమ్మందాకా వెళ్ళేసరికి "కాంతారావుగారూ" అని పిల్చాడు పరంధామయ్య.

ఇద్దరూ వెనక్కి తిరిగారు.

"మీ రిప్పుడుంటున్న డాబా యిల్లు ఇవేళ రాత్రికి ఖాళీచేసి పుల్లయ్యగారి కివ్వటం మర్చిపోకండే! అది హెడ్ క్లర్కు సంసారంకోసం నేను భరించే అద్దె ఇల్లు!" అన్నాడు వెటకారంగా నవ్వుతూ.

కాంతారావు నెత్తిన మరో పిడుగు!

"అయ్యా! ఉన్నపళంగా ఖాళీ చెయ్యమంటే ఎలాగండీ? నాకు మరో ఇల్లు దొరకొద్దూ?" అన్నాడు కాంతారావు కన్నీళ్ళు కారుతుండగా.

"దాందేముంది లెండి. ప్రస్తుతం పుల్లయ్యగారుండే ఇంట్లోకి మీరు వెళ్ళవచ్చు. కావాలంటే ఆ ఇంటాయనతో నేను మాట్లాడతాను - ఏమంటారు?" అన్నాడు పరంధామయ్య.

కాంతారావు ఔనన్లేదు. కాదన్లేదు. అలాగే నిలబడిపోయాడు. పుల్లయ్య నిలువునా బాధతో కుమిలి పోవడం మొదలెట్టాడు. మరుక్షణంలో గదిలో నుంచి నిబయట పడ్డాడు ఒక్క అంగలో.

"ఇదిగో! కాంతారావుగారూ! మీరు సాయంత్రం ఇంటికెళ్ళాక పరిస్థితంతా మీ ఆవిడతో చెప్పండి. కాని, పుల్లయ్యగారి ఉద్యోగం మళ్ళీ తీసేయించడానికి ఆవిడేదన్నా మహత్తరమైన ప్లానుచెప్తే మాత్రం ప్రయత్నించకండి. ఫలితం ఉండదు. పాపం ఆవిడకు ఉచ్చనీచాలు తెలియవులాగుంది" అన్నాడు పరంధామయ్య మరోసారి వికటంగా నవ్వుతూ.

పెళ్ళామంటే అసహ్యం కలగడం మొదలెట్టింది కాంతారావుకు. వెనక్కి తిరగబోయాడు.

"ఇదిగో! ఇంకొక్క సంగతి..ఇంత తిరణాలెందుకు జరిగిందో తెలుసా? ఆఫీసులో జరిగే సంగతులు, రహస్యాలు తమరు బయటపెట్టినందుకు. ఇకమీదనైనా బుద్ధిగా వుంటారని ఆశిస్తున్నాను. ఏమంటారు?" అన్నాడు పరంధామయ్య పాతధోరణిలోనే.

కాంతారావు ఏమీ అనలేదు. తలొంచుకు నిలబడ్డాడు అవమానభారంతో

"వెళ్ళి చార్జీ అప్పజెప్పవయ్యా! పో" గర్జిగా అరిచాడు పరంధామయ్య.

పోయాడు కాంతారావు_ చార్జీ అప్పగించేందుకు.

***